# ★ ★ చెలరేగే అశాంతి ★ ★

ఘట్టి ఆంజనేయ శర్మ

నువ్వు వ్రాసే జాబులు కొంత శాంతిని కలిగించినా, ఆ తాత్కాలిక మానసిక విశ్రాంతి, మందమారుతం వీచినప్పుడు క్షణకాలం అనుభవించిన పరిమళంలా, ఓ మధురానుభవము మాత్రమే....

మానవుడు ప్రపంచంలో నిత్యమూ అనేక కార్యాలు చేస్తుంటాడు. జీవనోపాధికోసంగాని, గౌరవ మర్యాదలకోసం, విధిగాగాని, అనేక వృత్తుల్లో ప్రతివారు ఏదోవిధంగా తల దూర్చి పని జేస్తున్నారు... ప్రతివారు చేసే పని వారి మనస్సును మీటేదనిగాని, వారికి ఇష్టమైందని గాని చెప్పలేం!

ఇష్టమవటమంటే దీనికి అంత మేమిటంటావ్?....కూలివాడుగూడ రాజునవాలని ఆశిస్తుంటాడు కదా అని దెప్పిపొడవచ్చు!....కూలివాడు అలా కోరడంలో ఎక్కువ తక్కువలే కారణం అంటాను....ఎక్కువ తక్కువలు లేని రాజ్యవాది అని అడగవచ్చు....సరిగ్గా అలాంటి ప్రభుత్వం లేకపోయినా, పుట్టుకచేత ఐశ్వర్యవంతుడై రాజ్యమేలి, దైవాంశ సంభూతునిగా పరిగణించుకునేవాడి మీద ఆ దేశంలోనే పుట్టి కటికదరిద్రుడై, కూటికోసం కష్టాలు పడుతూ, అందరికంటె తక్కువవాణ్ణని తలచబడేవాడు, ఏదేశంలోనైనా గౌరవం చూపించగలడా?

పైగా ఈ దురన్యాయానికి అతనిలో విప్లవ శక్తులు విజృంభిస్తుంటయ్!....ఎప్పటికైనా ప్రజలు తమ యిష్టానుసారంగా ఎన్నుకున్న ఓ హృదయపూర్వకంగా దేశం ఆమోదించిన త్యాగమూర్తులతో కూడుకున్న ప్రభుత్వమే కొంతైనా ప్రజాప్రభుత్వ మనిపించుకొని, వాళ్ళ కష్టాలు తీర్చడానికి ప్రయత్నించగలదని నమ్మకం....

మొన్న మా కాలేజి విద్యార్థులు, మన రాజ్యమే కదా ఇప్పుడనుకొని, గవర్నర్ వస్తే, యూనియన్ జాక్ తీసివేయమని, అందుకు కాదంటే సమ్మెచేశారు.

వారేమి జైళ్ళకు పోయి చావకుండా, ప్రభుత్వ అతిధులుగా వున్నవాళ్ళు కారు. అయినా వారిలో పొంగే స్వాతంత్ర్య భావతరంగాల్ని, ఉడతా భక్తి రూపంగా వెల్లడించారు.

ఈ విషయంలో విద్యాశాఖమంత్రి విద్యార్థుల్ని నుందలించిన విధం, శోచనీయంగాను, అమర్యాదకరంగాను వుంది!.... పదవీస్వీకరణ ముందు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించినట్లు ఇప్పుడు చేయ లేదు!...

వచ్చిన చిక్కేమిటంటే ఒకప్పుడు వారికి ఎదురు నిలిచి జైలులో అతిధులై వుండేవారు.... ఇప్పుడు పదవీ స్వీకరణ చేసిన తర్వాత విశాల భారత జైలులో అతిధులుగా వున్నారు.... మొత్తం మీద సమయానుకూలంగా టోపీలు మారుస్తున్నారు?....ఈ చిన్న విషయంలో నే నిచ్చిన తీర్పు సాహసమని నువ్వుఅన్నా, పరిస్థితుల పర్యవసాన సమీకరణగా నువ్వు ఆ అభిప్రాయంలోకి రాగలవని నా నమ్మకం....

పోగా ఢిల్లీలో, జాతీయ ప్రభుత్వంక్రింద చలామణి అవుతూన్న ప్రదేశంలో, మీరంతా నాయకుడని జేజేలు కొట్టే జవహర్ తన్ను ప్రభుత్వం నియమించిందని ప్రమాణం చేస్తూ పదవిలో కొచ్చాడు....మదరాసులో, సెంట్ జార్జికోట మీద బ్రిటిష్ పతాకం ఎగురుతుందని విద్యార్థులకు తెలిస్తే ఆ పని మీరు చెయ్యరనచ్చు!....నేనేం చెప్పదలచుకోలేదు."

అయినా అనుకోకుండానే ఈ విషయం నీకు వ్రాసాను.

ఇప్పుడు అందరి మాట అటుంచి విద్య నభ్యసిస్తున్నవారిలో "ఉత్సాహం" వుండి చదువుతున్నవారు విద్యార్థులలో నూటికి ఏ ఒక రిద్దరున్నా గొప్పే....తండ్రి న్యాయవాదైతే కొడుకు "లా" చదువుతాడు. తండ్రి ప్రాక్టీసు అందుకో

ఇండియా యొక్క
పుష్టికరమైన పానీయము



ఏకాగ్రచిత్తతకు టీ

☆

ఇండియన్ టీ మార్కెట్
ఎక్స్‌పాన్షన్ బోర్డువారి ప్రకటన

IK 285T6

డానికి డాక్టరైనా, ఇంజనీరైనా, ఏమైనా పనికి రాడుగా....అలాగే సాహిత్యంకోసం జీవిత కాలాన్నంతా వినియోగిద్దామనేవాడికి డబ్బుండదు....విధిగా మరో టెక్నికల్ చదువునో, మరి బీదవాడైతే ఏ గుమస్తా పనినో పట్టుకు దేవుళ్ళాడుతారు!....ఇలాగే చాలమందీ!....

అందాకా ఎందుకు! నా విషయంచూడు....నన్ను ఇంట్లో అందరూ అదలించి నిరుత్సాహ పరిచేవారే కదా!....మొన్న, పత్రికలు చదువుకుంటూ వ్రాసుకుంటూ, పాడుకుంటూ, చల్లగాలిలో మేడమీద ఒంటరిగా కూర్చున్నా! మామయ్య వచ్చారు. పాట ఆగిపోయింది....

"ఏమిట్రా ఆ పత్రికలు ... ఆ రాతలు!...." అన్నారు. ఆయన నన్ను అభినందించమనను.... ద్వేషించవద్దంటాను ... "ఏం....లేదు" అని ముక్తసరిగా సమాధానం చెప్పా!....ఆయన ఈ విషయంలో చాలసార్లు మందలించాడు. "ఈ పత్రికలు నీకు అన్నం పెట్టవు. ఈ పాడు వ్రాతలన్నీ....కాకితం, సిరా, కాలం, శక్తీ దండగకి కాక ఏముందిచెప్పు నువ్వు జీవితంలో శాంతంగా (అన్నానికి బట్టలకి లోటు లేకుండా అని భావన కాబోలు) వెళ్ళ బుచ్చాలంటే....ఎప్పుడో వీటికి స్వస్తి చెప్పాల్సింది!...."

.... .... .... .... ....

"వింటున్నావా?...."

"ఆఁ...."

"నేను చెప్పే మాటలు నీకు అంత యిష్టంగా వుండవని నాకు తెలుసు...." అంటూ అవన్నీ చూసి నిట్టూర్పు విడిచారు....

ఆయన మెల్లిగా వెళ్ళిపోయారు....బాగా ఆలోచించాను....నిజంగా నలుగురూ భావిజీవితంలో గౌరవించాలన్నా, హాయిగా జీవించాలన్నా, తల్లి భార్యా బిడ్డలకి సంతోషం కలిగించాలన్నా, నా పంథా మార్చుకోవాలని!....

అయినా ఈ తీర్మానం నాకు సంతృప్తి నివ్వలేదు....ప్రపంచంలో గొప్ప సాహిత్యకారులు, విజ్ఞాన వేత్తలు, అందరూ తమ వాంఛా సిద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేశారు!!....మరి నేనో ఏం వ్రాయను?....మనస్సులో చెలరేగే అశాంతిని గురించి....జాబు వ్రాస్తావుకదూ?....

—నీ అజేంద్ర....